APTEL/2015/65279

Postal Reg.No. MPM/L.22/VNEWS/2016-18

వెంకట్రామ నర్సింగ్ హోమ్
(చిన్నాపురం హాస్పటల్)
డా॥ రాళ్ళపల్లి వినీష
M.S, Obs - Gynaec
FILS (Fellow in Laparoscopy)
ప్రసూతి, స్త్రీల వ్యాధుల, శస్త్ర చికిత్స, సంతాన సాఫల్యం, లాపరోస్కోపి, స్కానింగ్ నిపుణులు
మా వద్ద సౌకర్యములు
★ IUI ల్యాబ్ (పిల్లలు లేని వాళ్ళకి చికిత్స)
★ స్కానింగ్
★ క్రయో. (క్యాన్సర్ నివారణకు)
★ CTG (శిశువు ఆరోగ్యం తెలిపే టెస్ట్)
★ లాప్రోస్కోపి. హిస్ట్రోస్కోపి
ల్యాబ్ మందులషాపు సౌకర్యము కలదు.
అత్యవసర కేసులు అన్నివేళలా చూడబడును.
సంప్రదించవలసిన వేళలు:
ఉదయం : 9గం॥ల నుండి 1.30ని॥లకు
సాయంత్రం : 5గం॥ల నుండి 8.30ని॥లకు
ఆదివారం సాయంత్రం శెలవు
ఫోన్: 7981496079
08672 - 222518

V NEWS TELUGU DAILY NEWS PAPER

వి న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com e-mail : vnewsindia@gmail.com

అధ్యాపకులే డైరెక్టర్లుగా స్థాపించబడిన
ఈ తరం విద్యార్థుల రేపటి స్వప్నానికి మార్గం
వాగ్దేవి జూనియర్ కాలేజి
బోధించు కోర్సులు
M.P.C. (E.M. & T.M.) with EAMCET
Bi.P.C. (E.M. & T.M.) with EAMCET
M.E.C. (E.M. & T.M.) with CA-CPT
C.E.C. (E.M. & T.M.) with CA-CPT
Contact: 98486 60423 9247032299
వాగ్దేవి విద్యాసంస్థల వారి శ్రీ విజయానంద డిగ్రీ కాలేజి
బుట్టాయిపేట, మచిలీపట్నం
Courses
B.Sc (M.P.C), B.Sc (M.P.Cs)
B.Sc (M.E.Cs), B.Com Computers

సంపుటి : 3 సంచిక 3 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మంలలో ప్రచురితం30-5-2017 మంగళవారం పేజీలు :4 వెల : రూ.3/-

# చంద్రబాబునాయుడు ఆదేశానుసారం రోడ్లపై ఉన్న గోతులను 48 గంటల్లో సరిచేయాలనే ఆలోచన




విజయవాడ.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశానుసారం రోడ్లపై ఉన్న గోతులను 48 గంటల్లో సరిచేయాలనే ఆలోచనకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని రోడ్లు, భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి సుమిత్రా దావ్రా చెప్పారు. సోమవారం విజయవాడలోని డి.వి.మేనర్ హొటల్‌లో ఏర్పాటు చేసిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో భాగంగా మొదటి రోజు వర్క్‌షాప్‌లో రోడ్లు, భవానల శాఖ ముఖ్యకార్యదర్శి సుమిత్రా దావ్రా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 42 వేల రోడ్లకు సంబంధించి ప్యాచ్ వర్క్ మెయింట్‌నెస్ ఏ విధంగా చేయాలి,క్రొత్త విధానాలను ఎలా ప్రవేశపెట్టాలనే అంశాలపై ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు క్రోడికరించి వారి అభిప్రాయాలను తెలియజేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఉన్న రోడ్లు పాడైనప్పుడు అది తెలుసుకోవడానికి 24 గంటల సమయం, మిగిలిన 24 గంటలు పాడైన రోడ్లను సరిచేయడానికి సమయం తీసుకుని, ప్రజలకు ఇబ్బంది లేని రోడ్లను అందుబాటుల్లోకి తీసుకురావాలని చెప్పారన్నారు. అందులో భాగంగా ప్యాచ్‌వర్క్ చేయడంలో క్రొత్త విధానాలను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని,అందుకు రాష్ట్రంలో ఉన్న సీనియర్ ఇంజనీరింగ్ ఆధికారులు, వివిధ ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్ధులు అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. దీనివల్ల రాష్ట్రంలో అత్యాధునికమైన రోడ్లు అందుబాటుల్లోకి వస్తాయన్నారు. రోడ్డు మెయింట్‌నెస్‌కు క్రొత్త విధానాలు ఎలా అవలంభించాలి, ఏ విధంగా అమలు చేయాలో చూస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న రోడ్ల పరిస్థితి తెలుసుకోవడానికి డ్రోన్ టెక్నాలజీ, రియల్ టైమ్ గవర్‌నెన్స్ ఆధారంగా గుర్తిస్తామని చెప్పారు. రోడ్ల మెయింట్‌నెస్ బాగా చేయడానికి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఒక స్మూత్ పాత్ వేయడానికి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో, డివిజన్‌లలో రోడ్లను ప్రజలకు అనుకూలంగా మలచడానికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే మంచి రోడ్లను రోడ్లు, భవనాల శాఖ వేసిందని సిబ్బందిని మెచ్చుకున్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో ఒక యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్లుతున్నామని, ప్రతి సంవత్సరం మూడో భాగం రోడ్లను మరమ్మత్తులు చేస్తామన్నారు. ఇప్పటి సిస్టం ప్రకారం తూర్పుగోదావరి జిల్లాలో మరమ్మత్తులకు (ప్యాచ్‌వర్క్) 12 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆధునాతనమైన రోడ్లను ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించడానికి ముఖ్యమంత్రి ఆదేశించారని, అందుకు అనుగుణంగా ఇంజనీరింగ్ ఆధికారులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.

ఈ వర్క్‌షావ్‌లో ఈ.యన్.సి జగన్నాధరావు, సుబ్బరాయశర్మ, సి.ఈలు రాజీవరెడ్డి, రామమ్మూర్తి, మేనేజింగ్ డైరెక్టర్ సాయికుమార్, 13 జిల్లాలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హొటల్స్ బంద్




(విన్యూస్, మచిలీపట్నం) : రాబోయే జిఎస్‌టి చట్టంలో హొటల్ రంగంలో 5 శాతముగా ఉన్న పన్నును ఒక్కసారిగా మన కేంద్ర ప్రభుత్వం వారు 18 శృతం నిర్ణయిం 26 శాతంగా పెంచి వినియోగదారులపై పెనుభారం మోపినందున దక్షిణ భారతదేశం ఆరు రాష్ట్రాల అసోసియేషన్స్ పిలుపు మేరకు ఈ నెల 30న బంద్ నిర్వహించనున్నట్లు ది మచిలీపట్నం హొటల్స్, మెస్‌లు, క్యాంటీన్‌లు, లాడ్జీలు, బేకరిల ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. స్దానిక ఈశ్వరరెసిడెన్సీలో జరిగిన విలేఖర్ల నమావేశంలో ఆయా వివరాలు తెలిపారు. ఈ నెల 30వ తేది మంగళవారం హొటల్స్ యాజమాన్యం బంద్‌కు పిలుపినిచ్చినట్లు జిఎస్‌టి చట్టం ప్రకారం 50 లక్షలు వార్షిక టర్నోవర్ దాటిన హొటల్స్‌కి 18 శాతం టాక్స్‌గా నిర్ణయించడం జరిగిందన్నారు. గతంలో కోటి 80 లక్షల వార్షికటర్నోవర్ 5 శాతం ట్యాక్స్‌మాత్రమే ఉండేదని, దాన్ని కొనసాగించాని 6 రాష్ట్రాల అసోసియేషన్, మంత్రి నరేంద్రమోది, కేంద్ర ఆర్ధిక మంత్రి అరుణ్ జైట్లే వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెల 3వ తేదిన జరిగే చివరి జిఎస్‌టి నిర్ధారణ కమిటి నమావేశములో హొటల్ రంగంపై వినియోగదారుడుపై పడే ఈ అదనపు పన్నుభారాన్ని కేంద్రం పరిశీలించాలని ఈ బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. జిఎస్‌టి విధానం అమలు చేయడం వలన ప్రధానంగా వినియోగదారుడుపైనే భారం పడుతుంద ప్రభుత్వ దీనిని ఆదాయ వనురుగా భావించకూడదని, ఈ విధానం వలన ప్రయోజనాలుకన్నా నమన్యలు అధికం. ఈ నమావేశంలో వేమూరి వెంకటరమేష్, వైస్‌ప్రెసిడెంట్ బషీర్ అహ్మద్, బండి రామకృష్ణ, పి.శివ శంకరరావు, సి.హెచ్ రాజేశ్వరరావు, ఎస్ఎస్‌గ్రాండ్ సుబ్బారావు, వనజమెస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్కాల విక్రయాలపై ఉక్కుపాదం:కలెక్టర్

## -విన్యూస్ గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్





(మచిలీపట్నం-విన్యూస్): గుట్కాల విక్రయాలపై ఉక్కుపాదం మోపనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలులో విన్యూస్ ద్వితియ వార్షికోత్సవ గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించి విన్యూస్ ఎడిటర్ టి.ప్రేమ్‌నాథ్, జిల్లా అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా గుట్కాల వినియోగం వల్ల కలిగే అనర్ధాలను తెలియజేసే విధంగా గోడపత్రికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసే క్రమంలో పత్రికల పాత్ర కీలకమని, ఆదిశలో విన్యూస్ యాజమాన్యం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. జిల్లాలో నిషేదిత గుట్కాల విక్రయాల ను అడ్డుకునేందుకు ఇప్పటికే అన్ని శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చామన్నారు. నిషేదిత గుట్కాలను విక్రయించిన వారిని జిల్లా బహిష్కరణ వంటి చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో మెహనరావు, సిఇఓ సత్యనారాయణ, డిఎంహెచ్ఓ వై కామేశ్వరప్రసాద్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పవిత్ర విద్యాసంస్థలు
రామానాయుడుపేట - మచిలీపట్నం
పవిత్ర కోపరేటివ్ జూనియర్ కాలేజి
(ఏపి ఇంటర్మీడియట్ బోర్డువారిచే గుర్తింపు పొందినది)
అందిస్తున్న కోర్సులు :
ఎం.పిసి, ఎం.ఇ.సి, సి.ఇ.సి (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం)
పవిత్ర డిగ్రీ కాలేజి
(కృష్ణా విశ్వవిద్యాలయంచే గుర్తింపు పొందింది)
కోర్సులు: ఎం.పి.సి, ఎం.పి.సిఎస్, ఎం.ఇ.సిఎస్, ఎం.ఎస్.సి,మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, బికాం(కంప్యూటర్స్, టాక్సేషన్)
వివరాలకై, అడ్మిషన్లకై సంప్రదించండి:
ఫోన్: 9848853068-9848853047
పవిత్ర ఒకేషనల్ కాలేజి
(బి.ఐ.ఇ. వారిచే గుర్తింపు పొందినది)
అందిస్తున్న కోర్సులు :
1. ఎం.పి.హెచ్.డబ్ల్యు (విద్యార్థినులకు మాత్రమే)
2. ఎం.ఎల్.టి .3. టాక్సేషన్
పవిత్ర పి.జి. కాలేజి
( కృష్ణా యూనివర్శిటీచే గుర్తింపు పొందినది)
అందిస్తున్న కోర్సులు :
ఎం.ఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ)
సంప్రదించండి:ప్రిన్సిపాల్,9848493304

నవజీవన్ పబ్లిక్ స్కూల్
(Recognised by the Govt.of A.p)
L.K.G, U.K.G & 1ST TO X th Classes
ఆర్.పి సెంటర్, మచిలీపట్నం. ఫోన్ : 08672-250875
స్కూల్ పున:ప్రారంభం 9-06-2017
మా ప్రత్యేకతలు :
# L.K.G నుండి కంప్యూటర్‌పై అవగాహన క్లాస్
# IIIrd క్లాస్ నుండి కంప్యూటర్ క్లాసెస్.
# L.K.G నుండి క్లాసెస్ నిర్వహించుట.
# VI నుండి X వరకు స్పెషల్ అవర్ క్లాసెస్ నిర్వహించుట
# చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుతున్నటు వంటి ఏకైక విద్యా సంస్థ మా మీ నవజీవన్
2016-17 టెన్త్ పరీక్షా ఫలితాల్లో నవజీవన్ ప్రభంజనం!!
ఎస్.మాధవి -10/10
టి.శశిధర్ - 10/10
ఎండి.సొహెల్ - 10/10
9.8 ముగ్గురు, 9.7 నలుగురు, 9.5 ముగ్గురు, 9.3 ముగ్గురు , 9.2 ఇద్దరు, 9.0పైన 18 మంది
2017-2018 అడ్మిషన్లు జరుగుచున్నవి
Head Mistress
K.V.N.SUJATHA,
B.Sc,M.A,Ed.,
Principal & Correspondent
K.Srinivasa Rao,
M.A,D.C.S.,





# రామ్మోహన్‌నాయుడు ప్రజల ఎంపీ: చంద్రబాబు



*విశాఖ: తెలుగుదేశం పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. మహానాడులో ఆయన మాట్లాడుతూ.. యువకుడ్కెన శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌నాయుడు ప్రజల నేతగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఎర్రన్నాయుడు ఆకస్మిక మరణం పార్టీకి తీరనిలోటుగా మారిందన్నారు. యువతలో ఉన్న శక్తిని గ్రహించి వారికి ప్రాధాన్యత ఇవ్వడంతో తెదేపా ఎప్పుడూ ముందుంటుందన్నారు. తండ్రి చనిపోవడంతో భూమా అఖిల ప్రియకు మంత్రి పదవి ఇచ్చామని.. ఆమె కూడా సమర్ధవంతంగా పనిచేస్తూ తన నమ్మకాన్ని నిలబెడుతోందన్నారు. చంద్రబాబు తన గురించి మాట్లాడుతున్న సమయంలో ఎంపీ రామ్మోహన్ నాయుడు చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు.*

# బాబు స్పీడ్ తో పోటీ పడలేకపోతున్నాడట




విశాఖపట్నంలో జరుగుతున్న టీడీపీ మహానాడులో ఏపీ మంత్రి లోకేశ్ మాట్లాడారు. ఈ సందరరేగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా ఉన్నాయి. యువకుడినైన తాను ముఖ్యమంత్రి చంద్రబాబు వేగంతో తాను పోటీ పడలేకపోతున్నానని చెప్పారు. విశాఖను ఐటీ హబ్ గా తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకుంటున్నట్లుగా ప్రకటించారు. అనంతపురం జిల్లాకు కియో కార్ల పరిశ్రమను తీసుకొచ్చిన ఘనత తన తండ్రిదేనన్న లోకేశ్.. తన తండ్రికి ఓపిక ఎక్కువన్నారు. ఒక గంట ఆలస్యమైనా.. వెయిట్ చేసి మరీ హెచ్ సీఎల్ తో ఎంవోయూ చేసుకున్నారని చెప్పారు. రాష్ట్రానికి రూ.1.35లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి 2.5లోల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత ఏపీ ముఖ్యమంత్రికి చెందుతున్న ఆయన.. టీడీపీ కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుందన్నారు. టీడీపీ కార్యకర్తల కోసం రూ.42.92కోట్లు ఖర్చు చేస్తున్నామని.. కార్యకర్తల పిల్ల కోసం రూ.10కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. దేశంలో ఏ పార్టీ కూడా తమలా కార్యకర్తల సంక్షేమం కోసం ఇంత భారీగా నిధులు ఖర్చు పెట్టటం లేదన్న లోకేశ్.. ముఖ్యమంత్రి రాష్ట్రానికి చేస్తున్న కృషి గురించి చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే..లోకేశ్ మాట్లాడుతున్నప్పుడు ఆనక్తికరనంఘటన ఒకటి చోటు చేసుకుంది. ఆయన ప్రసంగిస్తున్నప్పుడు ఆయన స్పీచ్ సమయం ముగిసిందన్న సూచన చేస్తూ బెల్లు మోగింది. తనకింకా నిమిషం మాత్రమే టైం ఉందని పేర్కొంటూ లోకేశ్ తన స్పీచ్ ను కొనసాగించారుమహానాడులో నేతలు మాట్లాడేందుకు ఐదు నిమిషాల సమయం ఇస్తారు. గడువు పూర్తి అయ్యే సమయానికి నిమిషం ముందు బెల్లు మోగుతుంది. లోకేశ్ మాట్లాడేటప్పుడు కూడా బెల్లును ఆన్ చేసి ఉండటంతో బెల్లు మోగింది.

# బీజేపీలోకి టీడీపీ కవిత?



ఎన్టీఆర్ పార్టీ స్థాపించినప్పటి నుంచి టీడీపీలో ఉన్న అతి కొద్ది మంది సినీ నటుల్లో కవిత ఒకరు. కానీ.. ఆమెను పార్టీ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. చంద్రబాబు పదేళ్ల ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టీడీపీ ఎక్కడ ఆందోళన కార్యక్రమాలను నిర్వహించినా కవితను తీసుకెళ్లేవారు. సినిమా వాళ్లు వస్తే జనం కూడా బాగా వస్తారన్న ఉద్దేశంతో ఆమె సేవలను బాగా వాడుకున్నారు. కానీ చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయ్యాక ఆమెను పార్టీ అస్సలు పట్టించుకోవడం లేదు. దీంతో ఆమె కూడా కొన్నాళ్లుగా పదేపదే అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. చివరకు ఇక లాభం లేదని ఆమె బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నాట్లుగా తెలుస్తోంది.రెండేళ్ల క్రితం హైదరాబాద్ లో జరిగిన మహానాడులోనూ ఆమెను వేదిక మీదకు పిలవకుండా అవమానించారు. అయితే మహానాడు వేదికపై స్థానం కల్పించడంతో పాటు సరైన గౌరవం దక్కేలా చూస్తానని టీడీపీ నేత పాయకరావు పేట ఎమ్మెల్యే అనిత హామీ ఇవ్వడంతో కవిత విశాఖకు వచ్చారు. కానీ అనిత విజ్ఞప్తి చేసినా కవితను మాత్రం నిర్వాహకులు వేదిక మీదకు అనుమతించలేదు. దీంతో జరిగిన అవమానాన్ని చెప్పుకుని మీడియా ముందే భోరున విలపించారు కవిత. మహానాడును బహిష్కరించి హైదరాబాద్ వెళ్లిపోయారు. లేటెస్టు సమాచారం ఏంటంటే ఆమెఇప్పుడు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. చంద్రబాబు అంటే గిట్టని బీజేపీలో ఒక వర్గం ఆమెతో చర్చలు జరిపింది. కవిత రాకతో ఏపీలో పార్టీకి ఉపయోగం ఉంటుందన్న ఉద్దేశంతో ఆమెను ఆహ్వానించారు. ఆమె కూడా టీడీపీలో ఉండి పదేపదే అవమానాలు ఎదుర్కోవడం కంటే బీజేపీలో చేరడమే మంచిదని నిర?యించుకున్నట్టు సమాచారం. నిజానికి కవితకు తమిళం కన్నడ తెలుగు హిందీ బాషాల్లో మంచి పట్టు ఉంది. కాబట్టి బీజేపీలో చేరి%%% పార్టీ పటిష‘తకు కృషి చేయాలని జాతీయ స్థాయిలో ఉన్న ఒక బీజేపీ నేత కొద్దికాలం క్రితమే ఆమెను కోరారు. కానీ టీడీపీలోనే కొనసాగుతానని ఆమె అప్పట్లో చెప్పారు. కానీ ఇప్పుడు పరిస్థితులు తారుమారుకావడం టీడీపీ పదేపదే అవమానిస్తుండడంతో ఆమె బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. చంద్రబాబుపై కోపంతో ఉన్న ఏపీ బీజేపీలో ఒక వర్గం ఇప్పుడు కవితను పార్టీలో చేర్చుకునేందుకు పావులు కదిపింది. అప్పుడప్పుడు టీడీపీ నేతలు బీజేపీని ఉద్దేశించి చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చేందుకు కూడా కవిత ఉపయోగపడుతారన్నది బీజేపీ నేతల అభిప్రాయంగా తెలుస్తోంది.

# రజనీకాంత్ పార్టీలోకి రెడీ టు జంప్



తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ పార్టీ ఏర్పాటు దాదాపు కనార్మైయిన సంగతి తెలిసిందే. తాజా పరిణామాలు ఇప్పుడు ఆ విషయాన్ని పూర్తిగా కనార్మ్ చేస్తున్నాయి. పార్టీ నిర్మాణానికి శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పార్టీని ఎలా నిర్మించాలి ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి? అనే దానిపై కసరత్తు మొదలైంది. దీనికోసం బెంగళూరులోని ఓ ఏజెన్సీ సేవలను రజనీ తీసుకుంటున్నారు. తమిళ ఓటర్ల నాడిని అధ్యయనం చేయడం ఓటర్లను ఆకట్టుకోవడానికి కావాల్సిన అజెండాను రూపొందించడం తదితర కార్యాలను ఈ ఏజెన్సీ చేస్తుంది. మరోవైపు ఇతర పార్టీల్లో ఉన్న ప్రముఖ నేతలను ఆకర్షించడంపై రజనీ ఆయన సలహాదారులు దృష్టిని సారించారట. ఎవరెవరిని పార్టీలోకి తీసుకోవాలనే విషయంలో ఇప్పటికే లిస్టు రెడీ చేశారని తెలుస్తోంది. 2019 లోక్సభ ఎన్నికల్లో రజనీ పార్టీ బీజేపీతో కలిసి పొత్తు పెట్టుకోవడం ఖాయంగా కనిపిస్తుండడం... అన్నా డీఎంకేలో పరిస్థితులు అయోమయంగా ఉండడంతో చాలామంది నేతలు రజనీవైపు చూస్తున్నట్లు టాక్. ఇమీడియట్ గా రజనీ పార్టీలో చేరేవారిలో అన్నాడీఎంకేకు చెందిన పాండ్యరాజన్ పేరు గట్టిగా వినిపిస్తోంది. రజనీ పార్టీ పెట్టడమే తరువాయి ఆయన చేరిపోతారని తమిళనాట వినిపిస్తోంది. అన్నాడీఎంకే ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా చేసిన పాండ్యరాజన్ ఆ తర్వాత పన్నీర్ సెల్వం గూటికి చేరారు. ఇంకా పలువురు నేతలు రజనీ కోసం ఎదురుచూస్తున్నారని... రజనీ బీజేపీ కాంబినేషన్ తమిళనాడు వర్కవుట్ అవుతుందని రాజకీయ వర్గాల్లో అంచనాలు కనిపిస్తున్నాయి.

# నందమూరి ఫ్యామిలీతో బాబుకు విభేదాల్లేవట!!



ఏపీ రాష్ట్ర మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆసక్తికరవ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి నందమూరి ఫ్యామిలీ నుంచి ఎవరూ రాకపోవటంపై తీవ్ర చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై రియాక్ట్ అయిన సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. నందమూరి కుటుంబంతో బాబుకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. విభేదాలున్నట్లుగా ప్రతిపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు చేస్తున్నట్లుగా కొట్టి పారేశారు. జూనియర్ ఎన్టీఆర్ సినిమాల్లో బిజీగా ఉన్నారన్న సోమిరెడ్డి.. “అందుకే ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు” అని చెప్పారు. మహానాడు విజయవంతం కావటం చూసి జగన్ పార్టీ ఈర్ష చెందుతోందన్న ఆయన.. రాష్ట్రంలో ఏ సమస్యపైన ప్రతిపక్ష పార్టీ అధ్యయనం చేసిందో చెప్పాలన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కు దరఖాస్తులు

(విన్యూస్, మచిలీపట్నం) : కృష్ణా జిల్లాలో 2017-2018 విద్యా సంవత్సరమునకు బెస్టు అవైలబుల్ స్కూల్స్ నందు 3, 5, 8 తరగతులలో ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. బెస్టు అవైలబుల్ స్కూల్స్, స్కూల్స్ వివరములు తదుపరి తెలియజేయబడును.ప్రవేశము కోరు తరగతులు మరియు సీట్లు - 142 (3, 5 %ప% 8 తరగతులు) తల్లి దండ్రుల వార్షికాదాయము : రూ.2,50,000/- లకు మించి ఉండరాదు. పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, మచిలీపట్నం మరియు సహాయ గిరిజన సంక్షేమ అధికారి, విజయవాడ వారి కార్యాలయములకు ముందుగా గాని లేదా 06-06-2017 సాయంత్రానికి గాని నేరుగా సమర్పించవచ్చును. తదుపరి చేరు దరఖాస్తులు స్వీకరణలోనికి తీసుకోనబడవు. విద్యార్థుల ఎంపిక ఖాళీ లకు అనుగుణముగా మరియు 09-06-2017 తేదిన లాటరీ పద్ధతి ద్వారా ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణముగా జరుపబడును. ఇతర వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెం. 08672-252407, 0866-2450240.

# శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్

(విన్యూస్, మచిలీపట్నం) : జిల్లాలో శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు దీనిలో భాగంగా ఇప్పటిదాక 1500 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌లు క్లోరినేషన్ చేసినట్లు మరో 2 రోజుల్లో మిగత 125 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌లు క్లోరినేషన్ పూర్తి అవుతాయని జిల్లా కలెక్టరు బి. లక్ష్మికాంతం సోమవారం నిర్వహించిన వీడియో కానారేన్సులో తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించి మీ సేవలో పెండింగ్ అన్ని క్లియర్ చేసినట్లు తెలిపారు. హ్యాపినెస్ ఇండెక్స్‌లో 9 పారామీటర్లు ఉండగా వీటిలో 6 పారామీటర్లలో కృష్ణాజిల్లా మొదటి స్ధానంలో ఉందని కలెక్టరు తెలిపారు. స్వీకారం కార్యక్రమం క్రింద జిల్లాలో 150 సంక్షేమ్వా హాస్టళ్లు, 42 అంగన్‌వాడి కేంద్రాలలో మౌలిక వసతులు పూర్తి స్ధాయిలో కల్పించి ముస్తాబు చేసినట్లు జూన్ 12వ తేది పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే రోజున తోరణాలు కట్టి విద్యార్థులకు స్వాగతం పలుకుతు స్వీకారం పెస్టివల్ నిర్వహించనున్నట్లు కలెక్టరు తెలిపారు. అన్ని పాఠశాలలను కూడా ఇదే విధంగా తీర్చిదిద్దుటకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# నేడు అన్ని మెడికల్ షాపులు బంద్

(విన్యూస్, మచిలీపట్నం) : ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలను నిలుపుదల చేయాలని గత కొన్ని నెలలుగా మందుల దుకాణాల యాజమాన్యాలు చేస్తున్న పోరాటం ఫలించలేదు. ప్రభుత్వానికి ఎన్ని విధాలుగా విజ్ఞప్తి చేసినప్పటికి స్పందన లేకపోవడంతో ఎన్నడూ లేని విధంగా మొదటి సారి మందల దుకాణాలను బంద్ చేయడానికి యాజమాన్యాలు నిర్ణయించాయి. ఈనె 30న దేశావ్యాప్తంగా కూడా మందుల దుకాణాలు బంద్ కానున్నాయి. అన్ని మందుల దుకాణాలను బంద్ చేయాలని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.

గత ఏడాది కాలంగా పోరాటం : ఆన్‌లైన్‌లో మందుల విక్రవయాలను జరపరాదని గత ఏడాది కాలంపైగా కేంద్రానికి మందల దుకాణాల యాజమాన్యాలు విజ్ఞప్తి చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర మంత్రుల దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. వీరంతా 1948 ఫార్మసీ చట్టం మేరకు మందుల దుకాణాలను నడుపుతున్నారు. రిటైల్ మందుల విక్రయాలు అంటే దానిని వ్యాపారంగా పరిగణించిరాదని, అదోక గౌరవ ప్రదమైన వృత్తి అని గమనించాలని కెమిస్ట్‌లు, డ్రగ్గిస్ట్‌లు అంటున్నారు. ఇదే విషయాన్ని 1989లో7 కేంద్ర ప్రభుత్వమే స్పష్టం చేసిందంటున్నారు.

ఆన్‌లైన్ సేల్స్‌లో ఇవి వీలవుతాయా? కెమిస్ట్‌లు, డ్రగ్గిస్ట్‌లు తాము చేసే మందుల విక్రయాలకు సంబంధించి కొనుగోలు, అమ్మకాల రిజిస్టర్లను అమలు చేస్తున్నారు. దీంతోపాటు స్టోరేజ్ కండిషన్, పరిశుభ్రతకు ప్రాధన్యత ఇస్తున్నారు. మందులు కొనుగోలు చేసిన వారికి ఆ మందులు ఎలా వాడాలో, ఏమోతాదులో వాడాలో తెలియజేయడంతో పాటు కౌన్సిలింగ్ కూడా ఉచితంగా ఇస్తున్నారు. రిటైల్ ఫార్మాసిస్ట్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. ఆన్‌లైన్‌లో సేల్ చేస్తే ఇవన్నీ అందుబాటులో ఉండవని, సాధ్యం కానే కాదని వ్యాపారులు స్పష్టం చేస్తున్నారు. మరోవైపు ఔషధ నియంత్రణ అధికారులు తరచు మందుల క్వాలిటిపై తనికీలు చేస్తుంటూరు. ఆన్‌లైన్‌సెల్‌లో మందుల నాణ్యతను ఎవరు పరిశీలిస్తారని వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. మోతాదు ప్రమాదమే..... ఆన్‌లైన్ ద్వారా మందులను రప్పించుకున్న వినియోగదారులలో వాటి మోతాదు మేరకు వినియోగించడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందంటున్నారు. ఆన్‌లైన్‌లో మందులు రప్పించుకున్నవారికి ఆమందులను విచ్చలవిడిగా వాడితే వచ్చే ప్రమాదానకి ఎవరు బాధ్యత వహిస్తారని వ్యాపారులు అడుగుతున్నారు.

ఆన్‌లైన్ సేల్స్‌తో ఉపాధి పోతుంది : కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పట్నాయిక్

ఆన్‌లైన్ సేల్స్‌తో మందుల దుకాణాలలో చాలా మందికి ఉపాధి పోతుంది. వినియోగదారులు కూడా ఇబ్బంది పడతారు. నేరుగా ఆన్‌లైన్‌లో వారి ఇంటికి మందులు వస్తాయి. మందులపై బ్యాచ్ నెంబరు, గడువుతేది, వచ్చిన మందు కరెక్టేనా అన్నవాటిపై ఎవరు అవగాహన కల్పిస్తారు. చదువకున్న వారికైతే కొంత అర్ధమవుతుంది. అదే అవగాహన లేనివారయితే ఏం చేయాలి? ఫార్మాసిస్టులయితే అందుబాటులో ఉంటాడు.

# వాస్తవాలు గ్రహించండి ముఖ్యమంత్రిగారూ!

## మహానాడు పేరిట అమలు కాని హామీలు

## రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఎద్దేవా

కాకినాడ: ఈ నెల 27, 28, 29ల్లో విశాఖలో జరిగిన తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమాన్ని అబద్దాల నాడు కార్యక్రమంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి పోల్చారు.స్ధానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ మహానాడులో తీర్మానించిన అన్ని అంశాలు అబద్దాల మయం అని ఎద్దేవా చేసారు.ముఖ్యంగా రైతులకు 24వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన తీర్మానం వాస్తవాలకు విరుద్ధంగా,పూర్తి అబద్దాల మయంగా ఉందన్నారు.ఎందుకంటే ఈ మూడు సంవత్సరాల కాలంలో రైతులకు రూ.14వేల రుణాలు మాత్రమే తిరిగి చెల్లించారని ఆ మొత్తం బ్యాంకు వడ్డీలకే సరిపోయిందన్నారు.ఇందిరాగాంధీ బ్యాంకులను పేద వారి పరం చేస్తే తెలుగుదేశం పార్టీ రైతులను వడ్డీ వ్యాపారుల పరం చేసారన్నారు.కరువు, భారీ వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల ద్వారా రైతులకు జరిగిన నష్టాన్ని ఊడ్చుటకు కాంగ్రెస్ కాలంలో విడుదల చేసిన 1300ల కోట్ల రూ.లు ఇప్పటి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు.రైతులకు పంటల భీమా చేయవలసిన ఈ ప్రభుత్వం ఆచేతనావస్ధలో ఉందన్నారు.పండిన పంటలకు కనీస మద్దత్తు ధర ఇవ్వలేని ఈ నిస్సహాయ స్ధితిలో ఉన్న ప్రభుత్వం కనీసం ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాయలేదన్నారు.సంవత్సరానికి 5వేల కోట్ల రూపాయల చొప్పున ధరల స్ధిరీకరణ నిధికి ఇస్తానని చెప్పిన ప్రభుత్వం 3సం.రాల పాటు ఇవ్వవలసిన 15వేల కోట్ల రూ.లు ఎక్కడ దాచిందన్నారు.ఇప్పటి వరకు ఎంత మంది కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించారో స్వేత పత్రం విడుదల చేయాలన్నారు.తెలుగుదేశం పార్టీ రైతుల పట్ల ద్రోహులుగా మిగిలి పోవడం ఖాయమన్నారు.అదేవిధంగా ఎన్ని సార్లు స్వర్గీయ ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేస్తారని ప్రశ్నించారు.అదేవిధంగా ఈ రాష్టానికి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక హెూదా ఇస్తానన్న మాటకు కట్టుబడి ఉందని దీనిపై పోరాటం చేయడానికి వివిధ జాతీయ పార్టీ నేతలతో ఈ నెల 4న గుంటూరులో ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని రఘువీరారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి వివిధ జాతీయ, రాష్ట్రస్ధాయి పార్టీ అధ్యక్షులు అఖిలేష్‌యాదవ్, శరత్‌యాదవ్, సుధాకర్‌రెడ్డి, డి.రాజా, తృణమూల్ కాంగ్రెస్ తరపున ప్రతినిధులు, సిపిఎం నుండి సీతారామ ఏచూరి వంటి వారు హాజరవుతారన్నారు.ప్రత్యేక హెూదా ముగిసిన అధ్యాయం కాదని ఇది సీమాంధ్ర హక్కుగా భావించి తమ పార్టీ కోటి సంతకాల సేకరణ, ప్రజాబ్యాలెట్ వంటి కార్యక్రమాల ద్వారా సమరం చేస్తున్న ఘనత కాంగ్రెస్‌దే అన్నారు.ఏపికి ప్రాణాధారమైన ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వే జోన్ సాధించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని రఘువీరారెడ్డి విరుచుకుపడ్డారు.ప్రత్యేక హెూదా వస్తే యువతకే నేరుగా ఉద్యోగాలు అవకాశాలు పొందే అవకాశం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసారు.ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు పంతం నానాజీ, పిసిసి ప్రధాన కార్యదర్శి జంగా గౌతమ్, నగర అధ్యక్షులు విలియమ్ హ్యారీ, కంపర రమేష్, కాంగ్రెస్ నాయకులు పంతం ఇందిర, పి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# 4 నుంచి రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు

(విన్యూస్, మచిలీపట్నం) : రాబర్డుసన్‌పేటలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జూన్ 4 నుంచి 11 వరకు కళ్యాణోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ దేసు వెంకటసుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో గ్రానైట్ రాళ్లు పరిపిస్తున్నామన్నారు. కార్యానిర్వహణాధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహనరావు, ట్రస్టీలు కర్రా శ్రీనివాసరావు, నరహరిశెట్టి కనక దుర్గాప్రసాద్, కంబాల శంకరబాబు, చినముత్తేవి వీరవసంతరావు, అర్చకుడు భాస్కరశర్మ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడులో బందరు నాయకులు



(విన్యూస్, మచిలీపట్నం) : విశాఖపట్నంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న మచిలీపట్నం మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ , రాష్ట్ర బి.సి. నాయకులు కొనకొళ్ళా జగన్నాధరావు(బుల్లయ్య), 34వ వార్డు మాజీ కోన్సిలర్ భాగ్యరావు, పట్టణ పార్టీ కోశాధికారి ఎండురి సురేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పద్మనాభుని శేఖర్ , కరీమ్ పాల్గొన్నారు.

# జూలై 15న విశాఖ రానున్న ప్రధాని నరేంద్రమోడీ

## ఆగస్టు 25న అమిత్‌షా పర్యటన ఖరారు

## ఎమ్మెల్సీ సోము వీర్రాజు వెల్లడి

కాకినాడ: కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 3సం.రాలు పరిపాలన పూర్తైయిన సందర్భంగా జూలై 15, 16 తేదీల్లో విశాఖపట్టణంలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశాలకు 15వ తేదీన ప్రధాని మోడీ హాజరవుతారని శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు తెలిపారు.స్ధానిక ఆర్ అండ్ బి కార్యాలయంలో సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది కేంద్ర మంత్రులు పర్యటనలో భాగంగా జూన్ 13వ తేదీన మంత్రి నిర్మలాసీతారామ్ తూర్పుగోదావరిజిల్లాలో పర్యటిస్తారన్నారు.అదేవిధంగా విశాఖలో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశాలకై జూన్ 2, 3 తేదీల్లో కోర్ కమిటీ ఏర్పాటు చేసి దాని ద్వారా ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.జూలై 15 ప్రధాని మోదీ రాష్టానికి వస్తున్న సందర్భంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున పండుగ వాతావరణం ఏర్పాటు చేస్తామన్నారు.అదేవిధంగా జాతీయ అధ్యక్షులు అమిత్‌షా రాష్టానికి ఆగస్టు 25 నుండి 27 తేదీల్లో విజయవాడ, రాయలసీమ, విశాఖపట్టణంలో పర్యటిస్తారని దీనికి సంబంధించిన విధి విధానాలు ఖరారుచేస్తామన్నారు.అదేవిధంగా మరొకమారు అఖిలభారత బిజెపి అధ్యక్షులు అమిత్‌షా రాయలసీమలో మరొకసారి పర్యటిస్తారన్నారు.జూన్ 15 నుండి జూలై 15వరకు జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలోను ప్రతీ పోలింగ్‌బూత్‌లోను పార్టీ విస్తారకులు ముమ్మరంగా పర్యటనలు చేసి పార్టీని బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు.ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పధకానికి రాష్టంలో పండిన కందిపప్పును, రాష్ట్రం ద్వారా ఎగుమతి అవుతున్న కోడిగుడ్లను, ఐసిడిఎస్ ద్వారా కొనుగోలు చేసి బడి పిల్లలకు పెడితే బాగుంటుందన్నారు.ప్రభుత్వ అధికారులకు ఇచ్చే లంచాలను ముఖ్యమంత్రి నిధికి ఇవ్వమని చెప్పడం అబ్కారీ శాఖ కమీషనర్ మాట్లాడడం అనాలోచిత చర్యగా అభివర్ణించారు.ఈ రాష్టాన్ని మట్టి మాఫియా, ఇసుక మాఫియా, లిక్కరు మాఫియా పరిపాలిస్తుందని ప్రభుత్వం ఈ మాఫియా నుండి బయటపడి సక్రమమైన పాలనను ప్రజలకు అందించాలని పిలుపునిచ్చారు.

# వ్యవసాయ ఉద్యాన అనుబంధ రంగాలలో అధిక దిగుబడుల సాధనకు కృషి చేయాలి : కలెక్టర్



(విన్యూస్, మచిలీపట్నం) : జిల్లాలో రైతులకు ఆదాయం రెట్టింపు అయ్యే విధంగా వ్యవసాయ ఉద్యాన అనుబంధ రంగాలలో అధిక దిగుబడుల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టరు బి. లక్ష్మికాంతం అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టరు మీ కోసం నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ జూన్ 2న ముఖ్యమంత్రి బెంజి సర్కిల్‌లో నవ నిర్మాణదీక్ష సందర్భంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తారన్నారు. 2014 జూన్, 2 రాష్ట్ర విభజన నాటి నుండి ఇప్పటిదాక 3 ఏళ్ల ప్రగతి అన్ని శాఖల అధికారులు సిద్ధం చేసి సిపివోకు వెంటనే పంపాలన్నారు. నవ నిర్మాణ దీక్ష కార్యక్రమాలు జూన్ 2 నుండి 8 వరకు వివిధ అంశాలపై ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు పాల్గొనే విధంగా వారిని ఆహ్వానించాలని, ప్రొటోకాల్ పాటించాలన్నారు. జూన్ 2వ తేదిన రాజధాని నీలిహరిత నగరం నమూనా ఏర్పాటు చేయలన్నారు. ఐటి మరియు సేవా రంగాల్లో గ్రోత్ రేట్‌లో జిల్లా మొదటి స్ధానంలో ఉన్నప్పటికి వ్యవసాయం, పరిశ్రమల రంగాల్లో కూడా గ్రోత్‌రేట్ సాధనకు కృషి చేయలన్నారు. వ్యక్తిగత తలసరి ఆదాయం పెంచాలని అన్నారు.

బాగా పని చేసిన అధికారులకు అభినందనలు-పుష్పగుచ్ఛాలుః-

జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన గడువుదాటిన అర్జీలు 1000 నుండి 10కి తగ్గించినందులకుగాను డిఆర్వో చెరుకూరి రంగయ్యను వారి బృందాన్ని కలెక్టరు ప్రశంశించి ఉత్తమ ఆర్‌డివోగా అభినందించారు. జిల్లా పంచాయితీ అధికారి (ఇన్‌ఛార్జి) కూడా 2 వేల నుండి 64కు తగ్గించగలిగారని కలెక్టరు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలందించడంలో బాగా పని చేసిన అధికారులకు ప్రతివారం మీకోసంలో పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలుపుతామని కలెక్టరు అన్నారు. ఈ ఆఫీసు ఫైళ్లు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రతిరోజు జీరో చేస్తున్నామని, ఫైళ్లు సకాలంలో పరిష్కరించాలని, కొర్రీలు వేయవద్దని కలెక్టరు సూచించారు. ఖరీఫ్ ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలని, పంట దిగుబడులు పెంచాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కొన్ని జిల్లాలో హెక్టారుకు 6400 కిలోలు, మన జిల్లాలో 5700 కిలోలు దిగుబడులు వస్తున్నాయని, దిగుబడులు పెంపు, సాగు విస్తీర?ం పెంపునకు కృషి చేయలన్నారు. వ్యవసాయం నుండి ఉద్యాన పంటల వైపు రైతులు మారాలని, రైతులకు రెండింతల ఆదాయం వచ్చే విధంగా వ్యవసాయ అధికారులు కృషి చేయలన్నారు. చేలగట్లపై కందులు సాగు చేయలన్నారు. జిల్లాలో ఈ -సీడ్స్ పథకం క్రింద 10,900 మెట్రిక్ టన్నులకుగాను 8100 మెట్రిక్ టన్నుల విత్తనాలు పంపిణీ చేసి రాష్ట్రంలోనే జిల్లాకు మొదటి స్ధానం వచ్చిందని, ఈ అంశంలో విశేష కృషి చేసిన జిల్లా వ్యవసాయ అధికారి నరశింహరావుకు కలెక్టరు అభినందించారు. మండల వ్యవసాయ అధికారులు పంటల పరిస్ధితిపై రైతులకు సూచనలు సలహాలు అందించి మార్గదర్శికులుగా నిలవాలన్నారు. ఉపాధిహామి పనులు 25 వేలకు పెంపు చేయాలని ప్రతి రోజు కూలీల సంఖ్య పెంచాలని కూలీలకు చెల్లింపులు పెండింగ్ ఉండకూడదని అన్నారు. 4 రోజుల్లో 10 వేల ఫాంపాండ్స్ గ్రౌండింగ్ చేయలన్నారు. చంద్రన్న కానుక సకాలంలో పంపిణీ చేయనందుకు డిఎస్ వో, సివిల్ సప్లయిస్ డిఎంల పని తీరుపై కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో 10 లక్షల మొక్కలు నాటుటకు ప్రణాళికలు తయారు చేయలన్నారు. ప్రతి నెల మొదటి ఆదివారం గ్రామస్ధాయి వరకు హ్యాపిసండే నిర్వహించి మ్యూజిక్, క్రీడలలో , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జూన్ 4వ తేది నుండి మొదలు పెట్టాలన్నారు. మచిలీపట్నంలో డ్రైనేజి, శానిటేషన్ బాగోలేదని, డ్రైన్స్‌లో ప్లాస్టిక్ వ్యర్ధాలు తొలగించాలని, ప్లాస్టిక్‌ను రోడ్ల నిర్మాణంలో వినియోగించాలన్నారు. సాలిడ్ వెస్టు మెనేజ్ మెంటు మొదలు పెట్టాలని, ప్రతి పంచాయితీలో 10 సెంట్ల స్ధలం గుర్తించాలన్నారు. జిల్లాలో యువ భవన్, బిసి భవన్, కాపు భవనాలు నిర్మించుటకు స్ధలాలు గుర్తించాలన్నారు. ప్రజల ఆహార భద్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. హెూటళ్లు, మాల్స్ ఆహార తనిఖీలు ముమ్మరం చేసినట్లు గుట్కా వంటి నిషేధిత ఆహార వస్తువులు విక్రయించే వారిని జిల్లానుండి బహిష్కరిస్తామని, పిడి యాక్టు క్రింద క్రమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టరు హెచ్చరించారు. నిత్యావసర వస్తువుల చట్టం క్రింద అర్జీదారునికి రావలసిన డిపాజిట్ మొత్తాలను మంజూరుకు డిఎస్‌వో గారి ద్వారా వెంటనే ఉత్తర్వులు ఇచ్చినందులకు కలెక్టరు బందరు ఆర్‌డివోను ప్రశంసించారు.

42 అంగన్‌వాడి కేంద్రాలు, 150 సంక్షేమ హాస్టళ్లు స్వీకారం క్రింద ముస్తాబుః-

స్వీకారం కార్యక్రమం క్రింద నెల రోజుల్లో స్వచ్ఛంద సంస్ధల దాతల సహకారంతో జిల్లాలో 150 సంక్షేమ హాస్టళ్లు, 42 అంగన్‌వాడి కేంద్రాలలో కనీస వసతులు అభివృద్ధి చేసి ముస్తాబు చేసినట్లు జిల్లా కలెక్టరు బి. లక్ష్మికాంతం మీ కోసంలో తెలిపారు. జూన్ 12వ తేదిన అన్ని హాస్టళ్లు, అంగన్‌వాడిలలో స్వీకార మహెూత్సవం నిర్వహించాలని విద్యార్ధులకు స్వాగతం పలకాలన్నారు. ఇందుకు కృషి చేస్తున్న సాంఘిక సంక్షేమశాఖ జెడి, ఐసిడిఎస్ అధికారులను , హెచ్ డబ్ల్యూవోలను కలెక్టరు అభినందించారు. హాస్టళ్ల అంగన్‌వాడిలలో విద్యార్థులు చిన్నారుల పుట్టిన రోజు వేడుకలు హాస్టళ్లలో నిర్వహించే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుడుతున్నమన్నారు. ఇందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తొలుత కలెక్టరు కలక్టరేట్ కాంపౌండ్‌లో పింఛను సమస్య పరిశష్కారానికి డిఆర్‌డిఎ ఏర్పాటు చేసిన స్టాలు పరిశీలించారు. ఇదే విధంగా ఉపాధిహామి, రేషన్ సమస్య పరిష్కారానికి స్టాల్సు ఏర్పాటు చేయాలని డిఎస్‌వో, డ్వామా పిడిలకు సూచించారు. వివి ధ పధకాల క్రింద బ్యాంకు రుణాలు పొందడంలో లబ్దిదారుల సమస్యలు పరిష్కారానికి స్టాలు ఏర్పాటు చేయాలని ఎల్‌డిఎంను మీ కోసంలో కలెక్టరు ఆదేశించారు. మీ కోసం సమావేశం మధ్యలో ఫోన్ మాట్లాడుతు డిస్టర్బ్ చేసిన కలక్టరేట్‌లో ఆర్‌టిఐ సూపర్నెంటుకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టరు డిఆర్‌వోకు సూచించారు. మీ కోసం సమావేశాలు వీడియో కానారేన్సులో ఉన్న మండల అధికారులు మ్యూట్ చేయాలని, సమావేశం డిస్టర్బ్ చేయవద్దని సూచించారు. డిఆర్వో, మైనార్టి సంక్షేమాధికారులు సమన్వయ రంజాన్ మాసంలో మసీదుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించలన్నారు. అధికారికంగా ఇఫ్తార్ విందు ఇవ్వడానికి తేది నిర్ణయించవలసి ఉందన్నారు.

మీకోసంలో అర్జీలుః-

జి. కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన గజగంటి తిరుపతయ్య తనకు సర్వేనెం 628/31లో మంజూరు చేసిన 16 సెంట్ల భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ మీ కోసంలో అర్జీ ఇచ్చారు. కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామంలో రీ సర్వే నెం. 202/2లో 3 సెంట్ల స్ధలంలో 30 ఏళ్ల నుండి నివశిస్తున్నామని, న్యాయం చేయాలని కోరుతూ యరబర్ల నాగేమల్లేశ్వరరావు మీ కోసంలో అర్జీ ఇచ్చారు.గుడివాడ మండలం వలివర్తిపాడు గ్రామానికి చెందిన అద్దెపల్లి పరశురామయ్య తీసుకున్న ఆటోలోను పూర్తిగా చెల్లించినప్పటికి మోసం చేస్తున్న ఫైనాన్స్ కంపెనీ వారిపై చర్యలు తీసుకోవాలని క్లియరెన్స్ పత్రం ఇప్పించాలని కోరుతూ మీ కోసంలో అర్జీ ఇచ్చారు.నందిగామకు చెందిన మల్లంపూడి తిమోతి, కొల్లు జగన్మోహనరావు, రంగా వెంకటేశ్వర్లు, కురాకుల చిన్న, ఇంళ్లస్ధలం మంజూరు చేయాలని కోరుతూ మీ కోసంలో అర్జీ ఇచ్చారు.కైకలూరు మండలం కొట్టాడ గ్రామ పరిధి రాజులకొట్టాడకు చెందిన కొక్కిలిగడ్డ సత్యన్నారాయణ, తదితరులు సర్పంచ్ ఆక్రమించుకొన్న పోరంబోకు స్ధలం పేదలకు పట్టాలు ఇప్పించాలని కోరుతూ మీ కోసంలో అర్జీ ఇచ్చారు. ఉయ్యూరుకు చెందిన మహ్మద్ అబిదున్నీసా తన తండ్రి వివాహ సమయంలో ఇచ్చిన స్ధలం కాగితాలలో పేరు మార్పు చేయించాలని కోరుతూ మీ కోసంలో అర్జీ ఇచ్చారు. కానూరు పిఎసిఎస్ అధ్యక్షులు ఎన్. నాగేశ్వరరావు తదితరులు పామర్రు ఈస్ట్ సైడ్ ఛానల్ నుండి రామరాజుపాలెం కాలువకు రావాల్సిన సాగునీటి వాటా వచ్చే విధంగా చూడాలని మీ కోసంలో అర్జీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిఆర్వో చెరుకూరి రంగయ్య, ముడ విసి ఎం. వేణుగోపాలరెడ్డి, డిఆర్‌డిఎ పిడి చంద్రశేఖరరాజు, ఆర్‌డివో పి. సాయిబాబు, డిఎస్‌వో నాగేశ్వరరావు, సిపివో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లు హరనాథ బాబు హఠణ్మరణం



(విన్యూస్, మచిలీపట్నం ) : సోమవారం విజయవాడలోని సతీష్ హాస్పిటల్లో హరినాథ హఠన్మరణం చెందారు. అనారోగ్యంతో నిన్న విజయవాడ హస్పిటల్లో మరిణించారు. హరనాథ (76) 1941 జూన్ 4 న మచిలీపట్నం గరాలదిబ్బలో కొల్లు భుజంగ రావు, సౌబాగ్యమ్మలకు 3వ సంతానంగా జన్మించారు. ఉన్నవిద్యనభ్యసించి 18 సంవత్సరాలకే జిల్లా పరిషత్లో ఉద్యోగాన్ని పొందారు. వివిధ హెూదాల్లో జడ్పీ సూపరింటెండెంట్గా, గుడ్లవల్లెరు, ముదినేపల్లి ఎం.డి.ఓ.గా, 1999లో మంత్రి నడకుదిటి నరసింహరావు గారికి పి.ఎ.గా 5 సం.లు పనిచేయడం జరిగింది, అంతేగాదు మచిలీపట్నం అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ గా కూడా ఆయన సేవలందించడం జరిగింది. ఆయన మరణ వార్త తెలియగానే జిల్లాలోని నలుమూలల నుంచి ప్రముఖ రాజకీయనాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగస్తులు, మచిలీపట్నం పట్టణ పౌరులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఆయన లేని లోటు తీర్చలేనిది. అందరికి తలలోనాలుకలా, అన్ని వర్గాల ప్రజలను ఆప్యాంగా పలుకరించే పెద్దమనిషి దురమవ్వడం ఆవేదనకు గురిచేస్తోంది. సమస్యలతో మంత్రి గారి ఆఫీసుకు వచ్చే వారి సమస్యలపట్ల సత్వరమే స్పందించి వారికి బాసటగా నిలిచే వారని పలువురు గుర్తు చేసుకొన్నారు. ఈ రోజు ఉదయం 9.00 గంటలకు సర్కిల్ పేటలోని ఆయన నివాసం నుంచి అంతిమ యాత్ర జరుగును.

# కటకటాల పాలైన ఎమ్‌బిఏ విద్యార్ధి

## 15 లక్షల విలువైన బంగారు నగలు స్వాధీనం

కాకినాడ: క్రమశిక్షణ కొరవడి చిన్న తనం నుండి వ్యసనాలకు బానిసైన వారి జీవితాలు ఏ విధంగా రూపుదిద్దుకుంటాయో అనడానికి అడబాల వెంకటశివ జీవితమే ఉదాహరణగా చెప్పవచ్చు.ఎమ్‌బిఏ చదువుతు మెరుగైన జీవితాన్ని గడపాల్సిన అడబాల శివ పోలీసుల చేతికి చిక్కి కటకటాల పాలయ్యాడు.

# ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యం చేయవద్దు

## పోరకలు, చాటలతో కలెక్టరేట్ వద్ద సీపీఐ నిరసన

## చంద్రబాబు దిష్టిబొమ్మ దిగ్ధం, అరెస్టు

కడప,: అధిక ధరలను అదుపు చేయకపోగా, రేషన్ షాపులు (చౌద దుకాణాల )ద్వారా చేసే ఒక్కొక్క నిత్యావసర వస్తువులను కట్ చేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడాన్ని నిరసిస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అంతకుముందు చంద్రబాబు దిష్టిబొమ్మను పోరకలు, దాటలతో కొట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యరద్శి ఎన్. వెంకటశివ మాట్లాడుతూ, దాదాపు 66 సంవత్సరాలుగా ఉ న్న ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ముఖ్యమంత్రి విధానాలు, చర్యలు ఉండడం దారుణమన్నారు. రేషన్ షాపుల ద్వారా అందించే సబ్సిడీ ఆహార వస్తువులను పొంది పేద, మధ్య తరగతి కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గత మూడేళ్లుగా చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకుల సరిమాణం తగ్గించడం, ఆ తర్వాత ఆ వస్తువులను ఏకంగా రద్దు చేస్తున్నారని అన్నారు. జూన్ నెల నుండి యధావిధిగా చక్కెర, కిరోసన్ పంపిణీ చేయడంతోపాటు రద్దు చేసిన కందిపప్పు, గోధమలు, పామోలిక్ తదితర వస్తువులను రేషన్‌కార్డుదారులకు సబ్సిడీతో అందించాలని డిమాండ్ చేశారు. దేశలోని మిగితా రాష్ట్రాల్లో 10 నుంచి 26 రకాల వస్తువులను చౌక దుకాణాల ద్వారాకార్డుదారులకు అందజేస్తుంంటే ఇక్కడ 3 వస్తువులను కూడా సక్రమంగా పంపిణీ చేయని దౌర్భా పరిస్థితుల్లో చంద్రబాబు ఉండడం దారుణమన్నారు. పేదల కపుడు కొట్టి పెద్దలు ఉండేలా రాజధాని అమరావతిని పెట్టుబడిదారుల కనుసన్నల్లో నిర్మిస్తున్న చంద్రబాబుకు పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు తగిన మూల్యం చెల్లిస్తారని ఆయన పేర్కొన్నారు.

# మృతి చెందిన పోలీసు కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం : ఎస్పీ

కడప: ఇటీవల అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలకు జిల్లా ఎస్పీ పి.హెచ్.డి రామకృష్ణ రూ. 2 లక్షల చొప్పున సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. పోలీసు వితరణ నిధి నుండి ఎస్పీ ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన జి. ఎరికలయ్య సతిమిణి .చంద్రకళకు రూ. 2 లక్ష ల చెక్కు అందజేశారు. అలాగే అనారోగ్యంతో మరణించి ఏ.ఆర్ఎస్.ఐ పి చిరంజీవులు సతీమణి పి .వరలక్ష్మికి రూ. 2 లక్షల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబాలకు పోలీసు శాఖ అండగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.

# పరిమితులకు మించి లోడు చేయరాదు

గుంటూరు: మిర్చి రైతు తదితర పంటల ఉత్పత్తులను రవాణా చేసే క్రమంలో లారీలపై పరిమితికి మించి సరకు ఎక్కించరాదని అర్బన్ ఎస్పీ త్రిపాటి అన్నారు. జాతీయ రహదారులపై ఇటీవల మిర్చి లారీలు దహనమైన ప్రాంతాలను, గోదాములు అగ్నికి ఆహుతి అయిన ప్రదేశాలను ఎస్పీ సందర్శించారు. ఆయా ఘటనలకు గల కారణాలను పరిశీలించి దర్యాప్తు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లారీలు, ఇతర భారీ వాహనాలపై పరిమితికి మించిన ఎత్తులో బస్తాలు వేయడంతో అవి విద్యుత్ తీగలకు తగిలిన క్రమంలో మంటలు రేగడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. విద్యుత్ తీగలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కిందకు వేలాడుతున్న చోట వాహనాలు జాగ్రత్తగా తీసుకెళ్లాలని సూచించారు. అనుకోకుండా అగ్నిప్రమాదం జరిగితే వెంటనే అగ్ని మాపక శాఖకు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ఆయన వెంట ఎఎస్పీ, సిఐ ఉన్నారు.


V స్మార్ట్ యాడ్స్

**కావలెను**
మచిలీపట్నం నవరంగ్ ఆటోకన్సల్టెన్సీలో పనిచేసేందుకు కంప్యూటర్ నాలెడ్జ్ గల వారు వెంటనే కావలెను. అక్కౌంట్స్ పరిజ్ఞానం గల వారికి ప్రాధాన్యత ఉంటుంది. వివరాలకు : నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ బెల్ కంపెనీ ఎదురుగా, మచిలీపట్నం

**TOLET**
మచిలీపట్నం, జిల్లా కోర్టు సెంటర్, సాయి బాబాగుడి ఎదురు రోడ్డు, భాష్యంమ్కూల్ దగ్గర తూర్పు ఫేస్ రోడ్డు కలిగి సుమారు 600 SFT విస్తీర్ణం కలిగిన మూడు అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు.
9347576464
9247820490

**రీ సేల్...ప్లాట్స్**
మచిలీపట్నం జ్యూయలరీపార్కు ఎదురురోడ్డులో ఉన్న 100అడుగుల బైపాస్‌రోడ్‌కి అనుకుని ఉన్న 150 ప్లాట్స్ గల మెగా వెంచర్‌లో రీ సేల్‌కు ప్లాట్ అమ్మకంనకు కలదు. 200చ॥గ॥ల ప్లాట్ చ॥గ॥ 5,000/-లకే సంప్రదించండి: మూరత్నవాగశ్రీనివాను
9246732573

**వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..**
సంప్రదించండి
9848667347

**అమ్మబడును**
మచిలీపట్నం నర్కిల్‌పేట డో.నెం:28/534-2లో సుమారు 135 రేకులషెడ్డు ఇంటిభాగం (తూర్పు భాగం) అమ్మబడును. విజయవాడ కొండపల్లి ఏరియాలో అభినందన వెంచర్ ప్లాట్లు 135చ॥గ॥ 200చ॥గ॥ అమ్మబడును. మధ్యవర్తులు లేరు. వివరాలకు :
8374144649

**TOLET**
మచిలీపట్నం దిమ్మలసెంటర్ సమీపంలో డిక్కొల్లు వీరాస్వామి వీధిలో కిచెన్, మార్బుల్ తదితర పూర్తి సౌకర్యాలతో సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లు అద్దెకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్ర:
9866244236
9908037217

**TOLET**
మచిలీపట్నం మెయిన్‌రోడ్‌లో ఫస్ట్‌ఫ్లోర్ మొత్తం అద్దెకు ఇవ్వబడును. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులకు ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రౌండ్ ఫ్లోర్‌లో రెండు షాపులు విడిగా అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి: మినర్వా ప్రెస్ మరియు శ్రీ మయూరి బుక్‌స్టాల్
సెల్:9291801110
7702743695
08672-220218

**బిల్డింగ్ అమ్మబడును**
మచిలీపట్నం రామానాయుడుపేట సెంటర్లో మూడు అంతస్తుల బిల్డింగ్ అమ్మకంనకు కలదు. ఆసక్తి గల వారు సంప్రదించండి:
9393922344

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మాలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347


### 10 నాణేలు చెల్లవంటూ పుకార్లు

హైదరాబాద్: పది రూపాయల నాణిలు చెల్లవనే వదంతులు వ్యాప్తి చెందడంతో హైదరాబాద్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోని దుకాణాదారులు రూ. 10 నాణేలు తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు.

# ప్రజాస్వామ్యానికి విరుద్ధం

గుంటూరు, : రాజధాని నిర్మాణానికి కావాల్సిన భూ సేకరణ కోసం సామాజిక ప్రభావ అంచనా అధ్యయనంపై పర్యావరణ పరిరక్షణ పరిశోధనా సంస్థ ప్రతినిధులను రైతులు నిలదీశారు. తాడేపల్లి మండలం ఉండవల్లిలో సోమవారం సిఆర్‌డిఎ, ఈపిటిఆర్ఐ సంయుక్తంగా నిర్వహించిన సభలో గ్రామసభ ఏర్పాటు చేసే అధికారం ఎవరు ఇచ్చారో తెలపాలని రైతులు ప్రశ్నించారు. ఎవరు సూచనతో ఈ సభ ఏర్పాటు చేశారో తెలిపాలని రైతులు కోరారు. ఈపిటిఆర్ఐ ప్రతినిధి సంజీవ్ సమాధానం ఇస్తూ భూ సేకరణపై ఏర్పాటైన నిపుణుల బృందం ఆదేశాల మేకు ప్రజాభిప్రాయ సేకరణ చేసేందుకు సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత సభలో తీసుకున్న నిర్ణయాలను చదివి వినిపించాలని రైతులు పట్టుబట్టారు. పోలీసులు బందోబస్తుతో సభ ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారిని వెనక్కి పంపాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సర్వే చేయకుండా నివేదికలు రూపొందించారని అది కూడా పూర్తిగా తప్పులుగా నమోదు చేశారని రైతులు ఆరోపించారు. రైతులు అడిగిన ప్రశ్నలకు ఈపిటిఆర్ ప్రతినిధులు సరైన సమాధానాలు ఇవ్వలేకపోయారు.

# తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలి : కలెక్టర్

కర్నూలు,: కర్నూలునగరం బాలాజి నగర్‌లో ఉన్న తాగునీటి సమస్యను ఈ రోజు సాయంత్రం లోపల పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఫోన్ ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని ఆయా సమస్యలపై ఆయా శాఖల అధికారులతో నేరుగా మాట్లాడించి సమస్యలను పరిష్కారం చూపే డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం జరిగింది. జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్-2 రామస్వామి, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధరగౌడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డయల్ యువర్ కలెక్టర్, మీ కోసం పెండింగ్ సమస్యలు వివిధ శాఖలు, మున్సిపాలిటీలలో చాలా పెండింగ్ ఉన్నాయని, వచ్చే వారం సమావేశం లోపల జీరో చేయాలని లేకపోతీఏ చార్జీ మెమోలు తప్పవని హెచ్చరించారు. ఆస్పరి మండలం నగరూరు గ్రామంలో రిలియన్స్ కంపెనీ వారు 10 లక్షల 29 వేలు గ్రామాభివృద్ధి కోసం ఇచ్చారని, సర్పంచ్ ఆ నిధులు వినియోగించకుండ దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని అతనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కలెక్టరును కోరారు. శ్రీశైలం మండలం శ్రీశైలంలో మా అత్త గుండె వ్యాధితో సుత్తాంభీ చనిపోయిందని, డిఆర్‌డిఎలో ఇన్సూరెన్స్ చేసిందని, 8 నెలల నుంచి అడుగుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బనగానపల్లె మండలం, బనగానపల్లె ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రి డాక్టరు వారానికి రెండు రోజులే వస్తున్నారని మిగతా రోజులు తెరవడం లేదని బనగానపల్లెకు చెందిన ప్రజలు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ జాయింట్ కలెక్టరు-2 మానిటరింగ్ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కౌతాళం మండలం, కోసిగి మండలం హెచ్ క్వార్టర్స్‌లో 108 వాహనం లేకుండా అవసరం లేని గ్రామాల్లో రాత్రి పూట ఉంచుతున్నారని, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ కూడా అందుబాటులో లేక గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారని, పేదవాళ్లం ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకోవాలంటే ఆర్థికంగా బాగా లేమని, విచారణ చేసి మహిళలకు 108, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయా మండలాలకు చెందిన బాధితులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. డయల్ యువర్ కలెక్టరు కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**నూతన రాజధాని అమరావతిలో అందుబాటు ధరలో డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లు**

గుంటూరు జిల్లా అమరావతి మండలం మల్లాది గ్రామంలో అవుటర్ రింగ్ రోడ్డుకి 1కిలోమీటర్ దూరం. నూతన రాజధాని అమరావతికి 8 కిలోమీటర్ల దూరం సీడ్ క్యాపిటల్ (ముఖ్యనగరం) 15 కి॥మీ దూరంలో గౌతం టవర్స్ అండ్ సిద్ధార్థ టవర్స్ డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు నిర్మాణము జరుగుచున్నది. 871 చ॥ అ॥లు 19 లక్షలు, 976చ॥అ॥లు 21 లక్షలు, 1216 చ॥ అ॥లు 25లక్షలు. ఇన్‌స్టాల్‌మెంట్ సదుపాయం కలదు.
డబుల్ బెడ్ రూం 42 ఈఎంఐ బుకింగ్ 1 లక్ష , ఎగ్రిమెంట్ 4 లక్షలు , నెలకి 25000, 6 నెలలకి ఒక్కసారి 2 లక్షలు కట్టుకోవాలి.
19 లక్షల బెడ్‌రూం ఫ్లాటుకి నెలకి 15వేలు, 6 నెలలకి ఒక్కసారి 1 లక్ష 75వేలు కట్టాలి. రాజధాని నుండి హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ హైవేకు అత్యంత సమీపంలో ఎన్.హెచ్ 9 నుండి కృష్ణానది వంతెనకు 1కి॥మీ దూరంలో కలదు. రాబోయే 5 సంవత్సరాలలో 25 లక్షల ఫ్లాట్లు 50 లక్షల నుండి పైగా పెరుగుతుంది. ఈ మంచి అవకాశాన్ని ఇన్వెస్టర్లు , రాజధానిలో సొంత ఇల్లు కావాలి అనుకొనే కస్టమర్లు సద్వినియోగపరచుకోండి. మచిలీపట్నం పోతేపల్లి శ్రీనగర్ కాలనీలో 42 ఇండిపెండెంట్ హౌస్‌లు 16లక్షల రూపాయలతో స్టార్ట్ చేసిన హౌస్‌లు రీసేల్ 30, 35లక్షలు అమ్ముకున్న వారు కలరు. సిఆర్‌డిఏ అప్రూవ్డ్ లేఅవుట్‌లతో, అన్ని పర్మిషన్‌లతో నిర్మాణం జరుగుచున్నవి.
సంప్రదించండి: కళ్యాణి టౌన్ షిప్ ప్రైవేట్‌లిమిటెడ్.కంపెనీ, సీనియర్ జనరల్ మేనేజర్, పెయ్యాల మధు (జాన్‌సన్),

**TOLET**
మచిలీపట్నం వరాసుపేట సెంటర్లో 120 ఎస్ఎఫ్‌టి గల పార్కింగ్ సౌకర్యం తో షాపు అద్దెకు కలదు. ఎటిఎంలకు,ఆఫీసులకు కావల్సిన వారు సంప్ర:
9849511611

**TOLET**
మచిలీపట్నం మార్కెట్ యార్డు పక్కన తూర్పు ఫేసింగ్‌లో రెండు షాపులు అద్దెకు కలవు. సంప్ర:
9441279831

**అడ్రస్ మార్పు**
మచిలీపట్నం రాజాగారిసెంటర్‌లోని హేమశ్రీ అరుణాచలేశ్వర ఆటోమొబైల్స్‌ను విజయకృష్ణ బార్ అండ్ రెస్టారెంట్(పీకాక్) ఎదురుగా గల షాపులోకి మార్చడమైనది. కస్టమర్ దేవుళ్లు గమనించ ప్రార్థన.
ఇట్లు హేమశ్రీ అరుణాచలేశ్వర ఆటోమొబైల్స్ ప్రొ॥ అల్లాడ బాలసూర్యశేఖర
సెల్:
9949758329
7386073999


# 30న జిల్లాలో హోటళ్ల బంద్

శ్రీకాకుళం కేంద్రప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న జీఎస్టీ చట్టంలో హోటళ్ల రంగంపై పన్నును 18 శాతం చేయటాన్ని నిరసిస్తూ దక్షణాది రాష్ట్రాల హోటళ్ల సంఘం పిలుపు మేరకు ఈ నెల 30వ తేదీన జిల్లాలోని హోటళు మూసివేసి బంద్ చేపడుతున్నట్లు రాష్ట్ర హోటళ్ల సంఘం ఉపాధ్యక్షుడు వరదా వెంకటఆనంద్ తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని స్థానిక క్ష హోటల్‌లో జిల్లా హోటల్ సంఘం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు అయిదు శాతం ఉన్న పన్నును ఒక్కసారిగా కేంద్ర ప్రభుత్వం 18 శాతానికి పెంచడం వల్ల వినియోగదారులపై ఎనలేని భారం పడుతుందని అన్నారు. పెంచిన పన్నులను ఉపసంహరించుకోవాలని దక్షిణాది రాష్ట్రాల హోటళ్ల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో పలుమార్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖమంత్రి అరుణజైట్లీ, జీఎస్టీ కమిటీని కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సైరైన న్యాయం జరగలేదన్నారు. పెరిగిన పన్నులు వినియోగదారులకు భారం కాకుండా ప్రభుత్వం ఉపసంహరించుకునేలా ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఈ నెల 30న దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కేరళ, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరిల్లోని హోటళ్లను మూసివేసి నిరసన తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ బంద్‌కు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. జిల్లా హోటళ్ల సంఘం అధ్యక్షుడు బోయిన శ్రీనివాసరావు (అమరావతి శ్రీను) మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పన్నులు పెంచడం వల్ల ఆ భారం వినియోగదారులపై పడి తద్వారా వ్యాపారాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర విభజన, పెద్ద నోట్ల రద్దు తదితర కారణాల వల్ల హోటల్ రంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. మరో వైపు పన్నుల భారం వేయటం వల్ల పరిశ్రమ దెబ్బతిని హోటళ్లు మూతపడితే ఈ రంగాన్ని నమ్ముకున్న వేలాది మంది జీవనోపాది కోల్పేయే ప్రమాదం ఉందన్నారు. హోటళ్ల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ హోటళ్లపై పన్ను పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు.

# మహానాడులో జిల్లా నాయకుల సందడి

శ్రీకాకుళం, ః విశాఖపట్నంలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో రెండో రోజు జిల్లా నాయుకులు, కార్యకర్తలు సందడి చేశారు. పలాస శాసనసభ్యులు గౌతు శ్యాంసుందర శివాజీ తన నియోజకవర్గం నుంచి పసుపు చీరలు ధరించి వచ్చిన మహిళలను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు పరిచయం చేశారు. తోలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు మెట్ట సుజాత మంత్రి లోకేష్‌తో ముచ్చటించారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు వేదికపై నారా లోకేష్‌తో మాట్లాడుతూ పలువురిని ఆకర్షించారు. సహావేదికపై సహచర ఎంపీ గల్లా జయదేవ్‌తో ముచ్చటిస్తూ కనిపించారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం ప్రకాష్ తమ నియోజకర్గ ప్రజలతో ముచ్చటిస్తూ కలియతిరిగారు.

# మత్స్యకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

శ్రీకాకుళం,ః మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అలాగే ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని మత్స్యకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.అప్పలరాజు ప్రభు డిమాండ్ చేశారు. మత్స్యకారుల హక్కుల సాధనలో భాగంగా జూన్ 8వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో రాష్ట్ర మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను శ్రీకాకుళంనగరంలోని స్థానిక పొట్టి శ్రీరాములు చేపల మార్కెట్ వద్ద సంఘం నాయకులతో కలిస ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభలో భాగంగా శ్రీకాకుళం నుంచి జీపు జాతా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నర్సాపురంలో జరిగే భహిరంగ సభలో జిల్లా నుంచి మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె.తిరుపతిరావు, జిల్లా మత్స్యకారుల సంఘం కార్యదర్శి జి.జంగమయ్య, నాయకులు ఎస్.పోలయ్య, వి.నారాయణ, సీతమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ప్లీనరీ సమావేశం

శ్రీకాకుళంః రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం మూడేళ్ల పాలనలో ఘోరంగా వైఫల్యం చెందిందని, వచ్చే రెండేళ్ల వ్యవధిలో ప్రజల్లోకి వెళ్లి వైకాపా బలోపేతానికి పాటుపడాలని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. జిల్లాలోని నరసన్నపేటలో గల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నరసన్నపేట నియోజకవర్గస్థాయి ప్లీన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ వైకాపా నాయకత్వం బలపడాలని సూచించారు. తటస్థులను పార్టీలోకి ఆహ్వానించాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. ప్రభుత్వ వైఫల్యాలు, విధానాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై పోరుకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. ముందుగా ప్లీనరీలో తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, వైకాపా నాయకులు మార్పు ధర్మారావు, ధర్మాన రామదాస్, బగ్గు రామకృష్ణ, సురంగి నరసింగరావు, కరిమి రాజేశ్వరరావు, మెండ రాంబాబు, ఎం.శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష

కర్నూలు: జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి 2017-18 యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి రెండు రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ సంబంధిత జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేటులోని సమావేశ భవనంలో డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం అనంతరం 2017-18కి సంబంధించిన వివిధ శాఖల్లో అమలు చేయాల్సిన వివిధ పథకాలపై యాక్షన్ ప్లాన్ తయారీపై కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టరు ప్రసన్న వెంకటేశ్, జాయింట్ కలెక్టర్-2 రామస్వామి, డిఆర్వో గంగాధరగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల నుండి స్వీకరించే ప్రతి ఫిర్యాదును ఆషామాషీగా తీసుకోకుండా వందశాతం పరిష్కారం చూపాలని, మీ కోసం పెండింగ్ కూడా జీరో చేయాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజలు సంతృప్తి చెందేలా ప్రభుత్వ కార్యక్రమాలు జరగాలన్నారు. దీని కోసం ప్రతి డిపార్టుమెంట్‌లో గతంలో ఇచ్చిన కార్యాచరణ ప్రణాళిక కాకుండా పక్కాగా అమలు జరిపే కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయం, ఇరిగేషన్ తప్ప మిగతా అన్ని విషయాల్లో వెనకబడి ఉన్నామన్నారు. అధికారులు బాధ్యతగా పనిచేసి, అన్ని సంక్షేమ పథకాల అమల్లో మొదటిస్థానంలో నిలిపేలా కార్యాచరణ ప్రణాళిక ఉండాలన్నారు. ప్రతి శాఖల్లో పారదర్శకత, బయోమెట్రిక్ విధానం అమలు కావాలని, దీన్ని సియం డ్యాష్ బోర్డులో పరిశీలిస్తారన్నారు. జూన్ 2వ తేదీ నుండి నవ నిర్మాణ దీక్ష కార్యక్రమాలు విజయవంతం కావడానికి ఎంపిలు, శాసనమండలి సభ్యులను, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చరకువాడను సందర్శించిన ఎస్పీ

కర్నూలు: వెల్దుర్తి మండలంలోని ప్యాక్షన్ గ్రామమైన చెరుకువాడను సోమవారం జిల్లా ఎస్పీ రవికృష్ణ సందర్శించించారు. ఇటీవల హత్యకు గురైన నారాయణరెడ్డి, సాంబశివుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం గ్రామంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తన భర్త హత్య చేసేందుకు కుట్ర జరుగుతోందని స్థానికి ఎస్పైకు ఎన్నిమార్లు విన్నివించుకున్న ప్రయోజనం లేకపోయిందని దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యర్థులు తన భర్తను హత్య చేశారని శ్రీదేవి ఆయనకు వివరించారు. తన భర్త వద్ద లైసెన్డ్ తుపాకీ ఉందని దానిని రెన్యూవల్ చేస్తామని డిపాజిట్ చేయించుకుని తిరిగి తన భర్తకు ఇవ్వనందునే ప్రత్యర్థులు ఓ పథకం ప్రకారం తన భర్త నారాయణరెడ్డిని హత్య చేశారని అన్నారు. మరో హతుడు సాంబశివుడి కుటుంబీలకును కూడా ఎస్పీ పరామర్శించి వివరాలు సేకరించారు. ఈ రెండు హత్యల వివరాలపై మరింత కీలక సమాచారం తీసుకునేందుకు ఆయన డీఎస్పీని నియమించినట్లు తెలిపారు. గ్రామంలో వ్యక్తుల కదలికలపై ఎప్పటికప్పుడు డేగ కన్ను వేసి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయాలని అన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు నేరుగా భోజనం

కర్నూలు,: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండే చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు నేరుగా వారికి అన్నం అందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఐడిఎస్ అధికారి సోమవారం ఇక్కడ తెలిపారు. పిల్లలు జన్మించిన వెంటనే మొదటి సంవత్సరం పుట్టిన రోజు జరుపుకోకముందే మృత్యువాత పడుతున్న సంఖ్య పెరుగుతున్నదని ఆయన అన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం పిల్లల మృత్యుల సంఖ్యను తగ్గించేందుకు ముందస్తుగా బాలింతలకు పౌష్టికాహారాన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ నేపథ్యంలో పత్తికొండ నియోజకవర్గాన్ని ఎంచుకున్నట్లు అధికారులు తెలిపారు.

వి న్యూస్





## మిలీనియం ఎంటర్ ప్రైజెస్ గిఫ్ట్ ఆర్టికల్స్ షోరూమ్ ప్రారంబం.....

*విజయవాడ: అందరికీ అందుబాటులో ఉండే విధముగా అన్ని రకాల పర్సనలైజెడ్ ప్రింటెడ్ గిఫ్ట్ ఆర్టికల్స్ షోరూమ్ ను ఆదివారం మారుతినగర్ లో ప్రారంబించారు. ఈ సందంతరేగా మిలీనియం ఎంటర్ ప్రైజెస్ నిర్వాహకులు సందీప్ మాట్లాడుతూ యువకులైన మేము ఒకరి మీద ఆధారపడకుండా స్వశక్తి తో ప్రింటెడ్ షోరూమ్ ను ప్రారంబించామన్నారు. కార్పొరేట్ రేంజ్ గిఫ్ట్ ఆర్టికల్స్ ను ఇండియా లో ఎక్కడికైనా చేరవేస్తామనారు. మా వద్ద ప్రింటెడ్ ఆర్టికల్స్ హెూల్ సేల్ కే లభ్యమవుతాయనారుఈ ప్రారంబం లో నిర్వాహకులు జి.మణికంఠ, జస్వంత్ , శ్రీ రామ్ లు పాల్గొన్నారు.*



## ఉచిత దంత వైద్య పరీక్షలు

విజయవాడ,: గుణదల రాంగోపాల్ థియేటర్ పక్కన ఉన్న ఎస్ వి ఎస్ డెంటల్ క్లినిక్ లో ఆదివారం, ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వాహకులు డాక్టర్ సందీప్, డాక్టర్ స్వప్న లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఉచిత వైద్య పరీక్షలు జరిపిన అనంతరం చికిత్స అవసరమైతే చికిత్స చేయించుకునేవారికి యాభై శాతం రాయితీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఎస్ వి ఎస్ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో గత వారం రోజులగా చలివేంద్రాన్ని ఏర్పాటుచేసి మంచి నీళ్లతో పాటు మజ్జిగ, టూత్ పేస్ట్, టూత్ బ్రష్ లు, మౌత్ వాష్ లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నైపుణ్యం గల నిపుణులైన డాక్టర్లతో ఆధునిక వైద్య చికిత్సా విధానాలతో చికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు. వైద్య శిబిరంలో పేరు నమోదు చేయించుకున్నవారు 3 నెలలకు ఒకసారి తమ క్లినిక్ లో ఉచితంగా చెకప్ చేయించుకోవచ్చన్నారు. రెండు పూటలా బ్రష్ చేయటం, ఆహారం తిన్న వెంటనే పుక్కిలించటం, 3 నెలలకు ఒకసారి చెకప్ చేయించుకోవటం వంటి దంత సంరక్షణ చర్యలు తీసుకొనటం వల్ల దంతాలు ఆరోగ్యంగా బలంగా ఉంటాయని పలు జాగ్రత్తలు తెలిపారు.

## ధర్మకోల్‌తో భవన నిర్మాణాలు

హైదరాబాద్, : ఆధునిక ఇపిఎస్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ధర్మకోల్‌తో భవనాలను నిర్మిస్తున్నారు. ప్రయోగాత్మకంగా మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని నగర మేయర్ బొంతు రామ్మోహన్ సోమవారం పరిశీలించారు. ఎక్స్‌టెండెడ్ పాలిసటర్‌రింగ్ మెటీరియల్‌గా పిలువబడే మందంతో కూడిన ధర్మకోల్‌ను ఈ ఎకో ఫ్రెండ్లీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో ప్రయోగాత్మాకంగా ఉపయోగించారు. సాధారణంగా ఈ భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు వ్యయం కానుండగా ఈ పద్ధతి ద్వారా పది శాతం కన్నా తక్కువ నిర్మాణ వ్యయం అవుతుంది. అంటే కేవలం ఈ హాల్‌ను 7 లక్షల ఖర్చుతో నిర్మించనున్నారు. ఎక్స్‌టెండెడ్ పాలిసటర్‌రింగ్ మెటీరియల్ ధర్మకోల్ షీటల్‌ను జిఐ వైర్లు రెండింటి మధ్య అమరుస్తారు. రసాయనాలు పూసిన ఈ పొరల మధ్య ధర్మకోల్ షీటల్‌తో గోడలు, పై స్లాబ్, మెట్లు నిర్మిస్తారు. జిఐ వైర్ కలిగిన ధర్మకోల్ షీట్లు గోడ, స్లాబ్‌లపై రెండు వైపులా కాంక్రీట్ నింపి నిర్మిస్తారు. దీనివల్ల నిర్మాణ వ్యయం గణనీయంగా తగ్గడం, అన్ని వాతావరణాలకు అనుకూలంగా ఉండడం, మామూలు సిమెంట్‌తో నిర్మాణం చేసిన భవనాల మాదిరిగానే దీని జీవనకాలం కూడా అంతే పటిష్టంగా ఉండడం, అతి తక్కువ నిర్మాణ సమయం పడుతుంది. కాప్రా సర్కిల్‌లో వినూత్నంగా నిర్మిస్తున్న ఈ ఎకోఫ్రెండ్లీ కమ్యూనిటీ హాల్‌ను నగర మేయర్ బొతు రామ్మోహన్, న్యూఢిల్లీ ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాల చారి, స్థానిక కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య తదితరులు సోమవారం పరిశీలించారు.




## స్నేహహస్తం అందిస్తున్నా కేసిఆర్ స్వీకరించడం లేదు : రేవంత్‌రెడ్డి

విశాఖపట్నం: ఏపీ సీఎం చంద్రబాబు స్నేహహస్తం అందిస్తున్నా తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ స్వీకరించడం లేదని తెలంగాణ టిడిఎల్పీ నేత రేవంత్‌రెడ్డి అన్నారు. మూడోరోజు మహానాడులో ఆయన పాల్గొన్నారు. చంద్రబాబు ఉదారస్వభావంతోనే తెలంగాణలో 24 గంటల కరెంట్ ఇవ్వగలుతున్నారని రేవంత్ తెలిపారు. ఎన్నికల హామీలన్ని కేసిఆర్ తుంగలో తొక్కారని విమర్శించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, తండాలను పంచాయితీలుగా మార్చడం, దళితులకు మూడు ఎకరాలు, కేజీ టూ పీజీ హామీలను విస్మరించారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అన్ని వర్గాలు కేసిఆర్ పాలనపై అసంతృప్తిగా ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రజాస్వామ్య హక్కులను కేసిఆర్ కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. టిడిపి హయాంలోనే తెలంగాణలో స్వర్ణయుగం అవుతుందని చెప్పారు. తెలంగాణలో సామాజిక న్యాయం కోసం, ఇరు రాష్ట్రాల మధ్య స్నేహ సంబంధాల కోసం టిడిపిని గెలిపించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## మియాపూర్ భూ కుంభకోణంపై సమగ్ర విచారణడిప్యూటీ సీఎం మహమూద్ అలీ

హైదరాబాద్: మియాపూర్ భూ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపిస్తున్నామని డిప్యూటీ సీఎం మహమూద్ అలీ స్పష్టం చేశారు. మియాపూర్ భూముల వ్యవహారంపై మహమూద్ అలీ అధికారులతో చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విచారణ జరిపి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. భూముల అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మొత్తం 796 ఎకరాల భూమిని అక్రమగా రిజిస్టర్ చేశారని, ఇందులో 547 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందన్నారు. గోల్డ్‌స్టోన్ భూముల వ్యవహారంపైనా విచారణ చేయిస్తామని మహమూద్ అలీ చెప్పారు. ఉద్యోగులకు ఎంత ఫిట్‌మెంట్ ఇచ్చినా ఇలాంటివి జరగడం బాధాకరమన్నారు. ఎక్కువకాలం ఒకే చోట పనిచేస్తున్న సబ్‌రిజిస్ట్రార్లను బదిలీ చేస్తామని చెప్పారు.

## కేసిఆర్ సర్వే ఓ పెద్ద జోక్ : పొన్నం

కరీంనగర్,: సీఎం కేసిఆర్ చేయించుకున్న తన సర్వేలోనే 4వ ర్యాంక్ పొందిన మాజీ డిప్యూటీ సీఎం టి.రాజయ్యకు తిరిగి ఆ పదవి ఇస్తారా అని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. సోమవారం ఇక్కడ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ సర్వే ఓ పెద్ద జోక్ అని విమర్శించారు. టిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికి టికెట్లు ఇస్తానంటున్నారని, ఇలా జరిగితే తాను ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పారు. తాను రాజ్యసభకు పోటీ చేస్తానంటూ రానున్న ప్రభుత్వం తమదేనని ఆయన చెప్పారు.













## ఈనెల 31, జూన్ 2న జరిగే అన్ని పరీక్షలు వాయిదా

హైదరాబాద్, : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఈ నెల 31, జూన్ 2న జరిగే అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు వర్సిటి అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 31న గురుకుల ఉపాధ్యాయ నియామకాలకు టిఎస్‌పిఎస్సీ స్క్రీనింగ్ టెస్ట్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అదేవిధంగా జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు. ఈ కారణాల వల్ల సంబంధిత రోజుల్లో జరిగే పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు తదుపరి సమాచారం కోసం ఓయూ వెబ్‌సైట్‌ను చూడాల్సిందిగా సూచించారు.




Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279